క్లుప్తంగా

ఎల్లారెడ్డిలో భారీ వర్షం



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో గురువారం భారీ వర్షం కురిసింది. దీంతో రైతులు ఖరీఫ్ సాగును ప్రారంభించారు. రైతులు విత్తనాలతో పాటు ఎరువుల కొనుగోలు, పొలం దున్నే పనులలో బిజీ అయ్యారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన



రామారెడ్డి: మండలకేంద్రంలో ప్రజలకు గురువారం రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ క్రైమ్‌పై పోలీస్ కళాబృందం సభ్యులు అవగాహన కల్పించారు. కళాబృందం సభ్యులు పాటలు పాడుతూ.. ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని పిలుపునిచ్చారు. షీటీం సభ్యురాలు సౌజన్య, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడి బడి బాట



నిజాంసాగర్(జుక్కల్): నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల్లోని పలు గ్రామాల్లో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడి బడి బాట కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వారు ఇంటింటికీ తిరుగుతూ మూడు సంత్సరాలలోపు చిన్నారులను అంగన్‌వాడీలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. టీచర్లు విజయలక్ష్మీ, వినోద, పార్వతి, రమా, ముక్తాబాయి, సంగమణి, గంగమణి, సరస్వతి తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



నిజాంసాగర్(జుక్కల్): సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్య కార్యర్తలు, ఆశా వర్కర్లు అందరూ అప్రమత్తంగా ఉండాలని మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు రోహిత్ అన్నారు. మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రం ఆవరణలో గురువారం పిట్లం, నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల ఆరోగ్య కార్యకర్తలకు ఆయన సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. సిబ్బంది వెంకటనారాయణ, పుష్ప, సవిత, అమృత, ఫర్హాన, సుజాత, సునీత, సులోచన, సుజాత తదితరులు ఉన్నారు.

నస్రుల్లాబాద్‌లో..



నస్రుల్లాబాద్: వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో సూర్యకాంత్ అన్నారు. మండల అభివృద్ధి కార్యాలయంలో గురువారం ఆయన పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

యోగాసనాలపై అవగాహన



బాన్సువాడ: పట్టణంలోని జిమ్‌లలో యువకులకు గురువారం అంతర్జాతీయ యోగా దినోత్సవం దశాబ్ది వేడుకల్లో భాగంగా యోగాసనాల పద్ధతులపై జిల్లా ఆయుష్ విభాగం ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ అవగాహన కల్పించారు. కఠినమైన పద్ధతులతో యోగాసనాలు చేయాలని అన్నారు. యోగాచార్య శ్రీనివాస్‌గౌడ్, తేజశ్రీ, ప్రశాంతి, సుగుణ, సౌజన్య, సౌమ్య, వేదప్రకాష్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని సాతెల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గురువారం పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. నాయకులు నాగరాజు, గంగాధర్ తదితరులు ఉన్నారు.



బాన్సువాడలోని సరస్వతి శిశు మందిర్‌లో గాయత్రి యజ్ఞం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



కామారెడ్డిలోని శిశుమందిర్‌లో..



మీసాన్‌పల్లి పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీవో ప్రకాష్

అట్టహాసంగా బడుల పున:ప్రారంభం

- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంల పంపిణీ



నల్లమడుగు ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరిన చిన్నారులను ఆహ్వానిస్తున్న ఉపాధ్యాయులు

సాక్షి నెట్‌వర్క్: వేసవి సెలవుల అనంతరం జిల్లావ్యాప్తంగా పాఠశాలలు గురువారం అట్టహాసంగా పున:ప్రారంభం అయ్యాయి. ఈసందర్భంగా మొదటిరోజు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మొదటి రోజే పుస్తకాలు, యూనిఫాంలను విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. కామారెడ్డి, బాన్సువాడలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాలల్లో గాయత్రి యజ్ఞం నిర్వహించారు. ఎల్లారెడ్డి మండలంలోని మీసాన్‌పల్లి ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపీడీవో ప్రకాష్ పరిశీలించారు. లింగంపేట మండలం నల్లమడుగు ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు ఉపాధ్యాయులు వినూత్నంగా స్వాగతం పలికారు. పాఠశాల ప్రవేశద్వారం వద్ద మామిడి తోరణాలు, బెలూన్‌లతో అలంకరించారు. ద్వారం వద్ద పూలు చల్లుతూ చిన్నారులకు, తల్లిదండ్రులకు ఆహ్వానం పలికారు. చిన్నారులకు కుర్చీలు వేసి సన్మానించారు. ఈసందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో రాష్ట్ర సర్కార్ అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నాగారం యూపీఎస్‌లో విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేస్తున్న చేస్తున్న ఎంఈవో



భిక్కనూరులో..



దోమకొండలో..



తాటిచెట్టుగడ్డతండా పాఠశాలలో..



కోనాపూర్ జెడ్పీహైస్కూల్‌లో నోట్‌బుక్కుల పంపిణీ



అన్నాసాగర్‌లో..



మాల్తుమ్మెద హైస్కూల్‌లో..



సజ్జన్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో..



బీబీపేట మండలంలో..

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



భిక్కనూరులో మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్ రోజా



కల్వరాల గ్రామంలో రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

భిక్కనూరు/ఎల్లారెడ్డి రూరల్/సదాశివనగర్/తాడ్వాయి/నాగిరెడ్డిపేట/ఎల్లారెడ్డి: భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, ప్రతి ఒక్కరూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. భిక్కనూరు, ఎల్లారెడ్డి, సదాశివనగర్, తాడ్వాయి, నాగిరెడ్డిపేట మండలాల్లోని పలు గ్రామాల్లో స్థానిక అధికారులు భూభారతిలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. భూములకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా లిఖితపూర్వకంగా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. వాటిని పరిశీలించి రైతులకు తగిన న్యాయం చేయడం జరుగుతుందన్నారు. అనంతరం పలువురు రైతుల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. ఆయా మండలాల్ల తహసీల్దార్లు, మండల అధికారులు, సొసైటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమాచారం..

దరఖాస్తుల ఆహ్వానం

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని మర్కల్‌స్టేజీ వద్ద గల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందుటకు అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ ఫస్ట్ ఇయర్‌లో చేరడానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఎస్సీ విద్యార్థులు అర్హులన్నారు. ఈ కోర్సులతో పాటు వృత్తివిద్యా కోర్సులు కూడా అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు.

నేడు ప్రసాదాల విక్రయానికి వేలం

రామారెడ్డి: మండల కేంద్రంలోని ఇసన్నపల్లి (రామారెడ్డి) కాలభైరవుడి ఆలయంలో ప్రసాదములు అమ్ముకునేందుకు దుకాణ సముదాయములను శుక్రవారం వేలంపాట నిర్వహిస్తామని ఆలయ ఈవో ప్రభుగుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ప్రాంగణంలో నేడు ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తామన్నారు. వేలంలో పాల్గొనేవారు రూ. 25వేల డిపాజిట్ చెల్లించాలని ఈవో సూచించారు.

విద్యుత్‌శాఖ అధికారులకు కొత్త ఫోన్‌నెంబర్లు

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి విద్యుత్‌శాఖ డివిజన్ అధికారుల ఫోన్ నంబర్లు మారినట్లు డీఈ విజయసారధి ఒక ప్రకటనలో తెలిపారు. నూతన నంబర్లు ఇలా..

ఎల్లారెడ్డి డీఈ	8712487063
ఏఈ టెక్నికల్	8712482337
ఏఈ కమర్షియల్	8712482338
ఏడీఈ ఎల్లారెడ్డి	8712482335
ఏఈ ఎల్లారెడ్డి	8712482335
ఏఈ నాగిరెడ్డిపేట్	8712482319
ఏడీఈ లింగంపేట్	8712482308
ఏఈ లింగంపేట్	8712482292
ఏఈ శెట్పల్లిసంగారెడ్డి	8712482306
ఏఈ గాంధారి	8712482282
ఏఈ సర్వాపూర్	8712482298
ఏఏవో ఎల్లారెడ్డి	8712482332

భిక్కనూరు టోల్‌ప్లాజా వద్ద ఇబ్బందులు ఉండవు



భిక్కనూరు: మండల పరిధిలోగల టోల్ ప్లాజా వద్ద స్థానిక వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని భిక్కనూరు సీఐ సంపత్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోగల ఫోర్‌వీల్ వాహనదారులు టోల్ ప్రజావద్ద చివరి దారి నుంచి గుర్తింపు కార్డు చూపించి వెళ్లవచ్చని తెలిపారు. ఇట్టి విషయంలో ఎవరూ డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదన్నారు. ఇట్టి విషయంలో టోల్ ప్లాజా సిబ్బంది అనుమతి ఇచ్చినట్లు చెప్పారు.

బిచ్కుంద మున్సిపాలిటీకి రూ.15 కోట్లు



బిచ్కుంద(జుక్కల్): కొత్తగా ఏర్పాటైన బిచ్కుంద మున్సిపాలిటీకి స్థానిక ఎమ్మెల్యే సహకారంతో రూ. 15 కోట్లు మంజూరు అయ్యాయని కాంగ్రెస్ నాయకులు మల్లికార్జునప్ప శెట్కార్ అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చిన నిధులతో మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. నాయకులు విఠల్‌రెడ్డి, గంగాధర్, షేక్. పాషా, నాయిని అశోక్, గోపాల్‌రెడ్డి, గంగారాం తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

హైదరాబాద్ తరలిన మున్నూరుకాపులు

కామారెడ్డి అర్బన్/నిజాంసాగర్(జుక్కల్): జిల్లాలోని మున్నూరుకాపులు గురువారం ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్ తరలివెళ్లారు. గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిశారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మంత్రి వర్గంలో స్థానం కల్పించి, మంచి శాఖను కేటాయించి మున్నూరుకాపు సామాజిక వర్గానికి న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్‌రావు, జిల్లా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

నేడు లక్ష్మీగణపతి ఆలయ వార్షికోత్సవం

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద గల లక్ష్మీగణపతి ఆలయ 16వ వార్షికోత్సవం నేడు (శుక్రవారం) నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు తెలిపారు.

దళితబంధు వాహనాల అందజేత

నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని అచ్చంపేట గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్ దళితబంధు వాహనాలను అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో సదరు లబ్ధిదారులకు అనివార్య కారణాల వల్ల నిధులు జమకాలేదు. ప్రస్తుతం నిధులు రావడంతో భువనగిరి ప్రమీల, అడ్డ నాగమణికి వాహనాలను అందజేశారు. నాయకులు లక్ష్మయ్య, బంగ్ల ప్రవీణ్, మంద బల్‌రాం, రాముర్‌రాథోడ్, ఎంపీడీవో గంగాధర్ తదితరులు ఉన్నారు.

మృతి చెందిన కార్మికుని భార్యకు పెన్షన్

కామారెడ్డి టౌన్: మున్సిపల్ వాటర్ వర్క్స్ విభాగం కార్మికుడు హసన్ షరీఫ్ విధులు నిర్వహిస్తుండగా మృతి చెందడంతో ఆయన భార్యకు పెన్షన్ మంజూరయ్యింది. గురువారం నిజామాబాద్ ఈఎస్‌ఐ మేనేజర్ మృతుడి భార్యకు పెన్షన్ మంజూరు పత్రాన్ని అందజేశారు. ప్రతీ నెల పెన్షన్ రూ. 14,880 వస్తుందని మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ తెలిపారు.

సినారెకు ఘన నివాళి



కామారెడ్డి అర్బన్: పట్టణంలోని కర్షక్ బీఎడ్ కళాశాలలో గురువారం సినారె వర్ధంతి సభను తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా సినారే చిత్రపటానికి వేదిక జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. సభలో సినారె కవితలు, పాటలను గానం చేశారు. నర్సయ్య, లింగం, చంద్రకాంత్, రవీందర్, నాగభూషణం, బాలనర్సయ్య, విజయరామరాజు, కిషన్ పాల్గొన్నారు.

జవాన్‌కు సన్మానం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): ఇటీవల ఆర్మీ నిర్వహించిన ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న నాగిరెడ్డిపేట మండలం కన్నారెడ్డి గ్రామానికి చెందిన జవాన్ మర్కంటి ప్రశాంత్‌ను గురువారం మండలంలోని గోపాల్‌పేటలో మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ సత్కరించారు. బీఆర్‌ఎస్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, నర్సింలు, రాజిరెడ్డి పాల్గొన్నారు.

నేటి చిత్రం



చెట్ల కొమ్మల మధ్యలో విద్యుత్ తీగలు

బాన్సువాడ : బాన్సువాడ మండలం దేశాయిపేట్–పోచారం రహదారి పక్కన చెట్ల కొమ్మల మధ్యలో ఉన్న విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. ఈదురుగాలులకు విద్యుత్ తీగలు ఒక్కదానికొక్కటి తగిలి మంటలు వస్తున్నాయి. ప్రమాదం జరగకముందే చెట్ల కొమ్మల మధ్య ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

– అయ్యాల సంతోష్‌కుమార్, ఉపాధ్యాయులు, దేశాయిపేట్

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

కామారెడ్డి : 94942 60200
ఎల్లారెడ్డి : 97053 46576 | బాన్సువాడ : 94402 11363 | జుక్కల్ : 97053 46578

ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



మద్నూర్‌లో ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేస్తున్న అధికారి



జిల్లా కేంద్రంలో విత్తనాల దుకాణ యజమానితో మాట్లాడుతున్న నాయకులు

మద్నూర్(జుక్కల్): రైతుల అవసరాన్ని ఆసరగా చేసుకొని అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని ఏవో రాజు హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఎరువుల, విత్తనాల దుకాణాలను, మద్నూర్ సహకార సంఘాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ప్రయివేటు వ్యాపారులు ఎరువులను ఎమ్మార్పీ ధరకే అమ్మాలని సూచించారు. స్పిక్ డీఏపీ కాకుండ అన్ని రకాల డీఏపీలను తీసుకోవచ్చని రైతులకు సూచించారు. మద్నూర్ సొసైటీలో యూరియా, డీఏపీ అందుబాటులో ఉందని తెలిపారు. సొసైటీ కార్యదర్శి బాబురావు, రైతులు, డీలర్లు ఉన్నారు.

విత్తన కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలి

కామారెడ్డి టౌన్: రైతులు ఎరువులు, విత్తనాల కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రైతుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్ అన్నారు. పట్టణంలోని పలు ఫర్టిలైజర దుకాణాలను గురువారం ఆయన జిల్లా నేతలతో కలిసి సందర్శించారు. శోభన్ మాట్లాడుతూ.. వానాకాలం సాగుకు విత్తనాలు, ఎరువులు సమకూర్చుకునే సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించే దుకాణాలను సీజ్ చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఆదరావత్ మోతీరాం నాయక్, నాయకులు గైని సాయిలు, సుధాకర్, బన్సీ నాయక్, కిషన్, గోవర్ధన్ తదితరులున్నారు.

అన్నదాతలను చైతన్యం చేయాలి...

కామారెడ్డి అర్బన్: మార్కెట్‌లో రైతులు కల్తీ విత్తనాలు, పురుగు మందులు, ఎరువులతో నష్టపోకుండా చైతన్యం చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు పైడి విఠల్‌రెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని లింగాపూర్‌లో గురువారం భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సన్నవడ్లకు బోనస్‌పై చర్చించారు. అంబీర్ ఆనందరావు, రాష్ట్ర కార్యదర్శి కొమిరెడ్డి అంజన్న, జిల్లా కార్యదర్శి శంకర్‌రావు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను నాణ్యతగా నిర్మించుకోవాలి



ఎల్లమ్మతండాలో ఇందిరమ్మ ఇల్లును పరిశీలిస్తున్న ఎంపీడీవో నరేష్



పోతంగల్ ఖుర్దులో..

లింగంపేట/గాంధారి/తాడ్వాయి/దోమకొండ: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇళ్లను నాణ్యతతో నిర్మించుకోవాలని గాంధారి ఎంపీడీవో రాజేశ్వర్ అన్నారు. పలు మండలాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గురువారం అధికారులు పరిశీలించారు. గాంధారి మండలం పోతంగల్ ఖుర్దు గ్రామంలో ఎంపీడీవో రాజేశ్వర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. వీలైనంత తొందరగా ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. ఎల్లారెడ్డిలో ఎంపీడీవో నరేష్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు పరిశీలించారు. దోమకొండతోపాటు వివిధ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ముగ్గుపోసి భూమిపూజ చేశారు. తాడ్వాయి మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు–బిల్లుల చెల్లింపులపై పంచాయతీ కార్యదర్శులకు హౌజింగ్ డీఈ సుభాష్ అవగాహన సదస్సును నిర్వహించారు.

పాత పెన్షన్ అమలు చేయాలి



కామారెడ్డి అర్బన్: తమకు పాత పెన్షన్ అమలు చేయాలని విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి డిమాండ్ చేసింది. ఈమేరకు వారు గురువారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును కామారెడ్డిలోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఉద్యోగులకు పాత పెన్షన్ అమలు కోసం తాను ప్రభుత్వంతో మాట్లాడుతానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. జేఏసీ చైర్మన్ కమలాకర్, ప్రదీప్‌కుమార్, మోహర్‌బాబా, సురేందర్, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

పదవికి న్యాయం చేయాలి



భిక్కనూరు: కాంగ్రెస్ అధిష్టానం అప్పగించిన పదవికి తగిన న్యాయం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ సూచించారు. మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన ఇంద్రకరణ్ రెడ్డి ఇటీవల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈసందర్భంగా ఆయన గురువారం మహేష్‌గౌడ్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ పలువురు నాయకులు ఉన్నారు.